Regd. No. H.N.L. 18

19-3-1993 ... 12 ... : 64 ... :12 ... 2.00

# జమీన్ రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట రామానాయుడు

## పివిపై సమరానికి

# ఆంధ్రనాయకుల సన్నద్ధం?

ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు పై అర్జునసింగారి నాయకులు ప్రకటించిన సమరంలో పలువురు ఆంధ్ర నాయకులు తమ వంతు పాత్ర నిర్వహించ బోతున్నట్లు తెలుస్తోంది. త్వరలో జరుగనున్న ఎఐసిసి సమావేశంలో తమ వాదనకు బలం చేకూర్చడానికి అర్జున్‌సింగ్ పనుపున మాజీమంత్రి శ్రీ ఫోతేదార్ హైదరాబాదుకు వచ్చారు. జలగం వెంగళ రావు, కాసు బ్రహ్మానంద రెడ్డి, శివశంకర్ వంటి సీనియర్ నాయకులను కలసి తమ వాదం విన్పించి, మద్దతు అర్థించారు. ఎట్టి పరిస్థితులలోనూ ఒకే వ్యక్తికి ఒకే పదవి అన్న సూత్రం పాటించి తీరాల్సిందే నన్నారు ఫోతేదార్. రాజీ పడే సూచనలే కన్పించ లేదాయనలో! అయితే జలగం, కాసులు ఆయనకేమి చెప్పి పంపిందీ తెలియదు. వీలైతే బ్రహ్మానంద రెడ్డి చేతనే, సూరత్ కుంభ్‌లో ఆ తీర్మానం ప్రతిపాదింప జేయాలన్నది అర్జున్‌సింగ్ ఎత్తుగడ అట.

ఈ ఇద్దరు నాయకులకు మొదటి నుంచి పివి పట్ల సదభిప్రాయం లేదు. తిరుపతి ఎఐసిసి సమావేశాల సమయంలోనే కాసు బ్రహ్మానంద రెడ్డి రుస రుసలాడారు. జలగం వెంగళ రావు బహిరంగంగా బయట పడక పోయినప్పటికీ ప్రైవేటు సంభాషణల్లో తమ అభిప్రాయాలు దాచుకోవడం లేదు. ఈ ఇద్దరు నాయకులు కత్తులు నూరితే, దాని ప్రభావం రాష్ట్ర ఎమ్మెల్యేలలో అపారంగా వుంటుంది. వీరందరి కంటే ముందుగా అలుక ప్రదర్శించిన డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి ఎందువల్లనో ఇటీవల సైలెంట్‌గా వుంటున్నారు. కాని ఆయన అనుచరులలో ఆ గుంభనం కన్పించడం లేదు. విజయ నగరం ఎమ్మెల్యే శ్రీ విజయ కుమార రాజా పత్రికా ప్రకటనతో పివి పై సమర శంఖారావం పూరించారు. రాజా,

> **కాసు, జలగం కరవాలాలు చేబూనుతారా ?**

రాజశేఖర రెడ్డి వర్గం క్రిందే లెక్క. నాయకుడి అనుమతి లేకుండా ఆయనంత సాహసం చేస్తాడా అన్నది ప్రశ్న. మాజీ మంత్రి శ్రీ చింతామోహన్ సంగతి సరేసరి! పివి తనకు ప్రథమ శత్రువు అని గొంతెత్తి అరుస్తున్నాడాయన.

స్వరాష్ట్రంలో ఇంత మంది నాయకులు వ్యతిరేకం కావడం పివికి సంకటం కల్గించే అంశమే. కాని ఆయన్నకు ముఖ్యమంత్రి విజయభాస్కర రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి శ్రీ జనార్దన రెడ్డిల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తున్నది. మెజారిటీ ఎమ్మెల్యేలున్నది ఈ పక్షంలోనే! వీరిదరి మద్దతూ రాష్ట్రంలో పివికి ఎదురులేని బలాన్నిస్తుంది. అందువల్లే అసమ్మతి కార్యకలాపాలను ఆయన టాటాకు చప్పుళ్ల వలె భావిస్తున్నారు. ఆంధ్ర నాయకులు పివిని కదిలించ లేక పోయినా, స్వరాష్ట్రంలోనే సంపూర్ణ మద్దతు పొందలేక పోతున్నారన్న అభిప్రాయం, చులకన భావం కల్గించగల్గుతారు. పివికి అదీ క్షేమం కాదు. కాని, అలిగిన ఆంధ్ర నాయకులను బుజ్జగించే ప్రయత్నం మాత్రం ఆయనేమీ చేయడం లేదు. లోక్ సభలో మెజారిటీని తారుమారు చేయగల్గిన జయలలిత దూరమైనప్పుడే ఆయన చలించలేదు కదా!

### పాణ్యం గొడవ

పాణ్యం ఎన్నిక విషయంలో తెలుగుదేశం పార్టీ విజయభాస్కర రెడ్డిని భ్రష్టు పట్టిస్తున్నది. నియోజక వర్గంలో వారు చేయగల్గింది ఏమీ లేదు. గ్రామాలలో రేణుక చౌదరిని పలకరించే దిక్కు కూడా లేదు. నగం బూత్‌లలో ఏజంటు నైనా పెట్టుకో గల్గుతారా అన్నది అనుమానమే. కర్నూలు జిల్లా తెలుగుదేశం నాయకులు కూడా ఈ విషయంలో చేతులెత్తేశారు. పోటీ చేయడానికి స్థానికంగా ఒక అభ్యర్థిని వెతికి పెట్టలేని వారు, గెలుపునెట్లా సంపాదించగలరు చెప్పండి! కాంగ్రెస్‌కు వన్నపనేని రాజకుమారి ఎట్నో, తెలుగుదేశానికి

కొరవ 6 పేజీలో

# రాయచోటిలో పరువు నిలుస్తుందా?

రాయచోటి ఉపఎన్నిక ఫలితాన్ని రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన పట్ల ప్రజాభిప్రాయంగా ప్రచారానికి వుపయోగ పెట్టుకోవాలని తెలుగుదేశం చేస్తున్న ప్రయత్నం కాంగ్రెస్ నాయకులకు ఇబ్బందిగా పరిణమిస్తున్నది. డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఎంతో మేక పోతు గాంభీర్యంతో మాట్లాడుతున్న, రాయచోటిలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు అంత సులభంగా కన్పించడం లేదు. జిల్లాలో పట్టు పోతుందనే ఉద్దేశ్యంతో అభ్యర్థిత్వానికి గట్టి పట్టు పట్టడం తప్ప, మనస్ఫూర్తిగా ఈ ఎన్నిక గొడవలో తల దూర్చే తలంపు రాజశేఖర రెడ్డికి లేదు. పార్టీ శ్రేయస్సు కూడా చూడకుండా హోం మంత్రి శ్రీ మైసూరా రెడ్డి, వ్యతిరేక ప్రచారం చేస్తూండడం; నియోజక వర్గంలో పలుకుబడి కల్గిన ఆదినారాయణ రెడ్డి కుటుంబీకులు తెలుగుదేశానికి ఫిరాయించడం రాయచోటిలో గెలుపును సందేహాస్పదం చేసింది. విజయభాస్కర రెడ్డి కూడా ఈ నియోజక వర్గాన్ని వైఎస్‌కు అప్పచెప్పడంలో రాజకీయ విజ్ఞత పాటించాడనే భావించాలి. హోం మంత్రి అభీష్టానుసారం క్యాండిడేట్ నిర్ణయం చేసి వుంటే ఓటమి గ్యారంటీ అయి వుండేది. వైఎస్ క్షేమంగా తమ గౌరవం కాపాడుకో గల్గి వుండేవారు. ఇప్పుడు అవకాశం లేదు. వైఎస్ కాంగ్రెస్‌ను గెల్పిస్తే – రెండు ఫలితాలు చూపి తెలుగుదేశం నోరు మూయించవచ్చు; ఓడితే వైఎస్ స్పీడుకు బ్రేకులేయవచ్చు.

తెలుగుదేశానికి ఈ నియోజక వర్గంలో ఎక్కడలేని ఆశలు కల్గుతున్నాయి.

కొరవ 6 పేజీలో

ఫోన్: 23538

**NCS కోచింగ్ ఇన్‌స్టిట్యూట్**

రోహిణి నగర్, ముత్తుకూరు రోడ్డు నెల్లూరు – 524 003

EAMCET–93

షార్ట్‌టర్మ్ కోచింగ్

ఇంజనీరింగ్ మరియు మెడికల్ ప్రవేశ పరీక్షలకు 16.4.1993 నుండి క్లాసులు ప్రారంభం

* ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలు
* అనుభవజ్ఞులు మరియు ప్రతిభావంతులైన అధ్యాపకులచే తరగతులు నిర్వహించ బడును
* బాల బాలికలకు ప్రత్యేక హాస్టలు వసతి గలదు


డే స్కాలర్లకు ప్రవేశము గలదు

24 3 93 నుండి అడ్మిషన్లు ప్రారంభం

పూర్తి వివరాలకు NCS ఆఫీసు నందు సంప్రదించండి

కె.యస్. రావు
కరెస్పాండెంట్

# ఉత్తరక్రియలు



మా కుమారుడు

## సిద్దారెడ్డి వెంకట నరేంద్రరెడ్డి

గుండాలమ్మపాళెం

(మేనేజర్ - ఉదయం - తిరుపతి)

15.3.93 తేది రాత్రి స్వర్గస్తులైరి వారికి దైవ సన్నిధిలో చిరశాంతి కలగాలని ప్రార్థిస్తూ

శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము

### వారి ఉత్తరక్రియలు

24.3.93 తేది బుధవారం నిలుపు – శిలాప్రతిష్ఠ

25.3.93 తేది గురువారం ఉ. 9.00 గంటలకు ఎత్తురేవు – శిలోద్వాసన

నెల్లూరు బాలాజీనగర్, ఆంధ్రా బ్యాంకు ప్రక్కన మా అల్లుడు చెన్నారెడ్డి పెంచలురెడ్డి గారి స్వగృహము నందు జరుగను.

బంధుమిత్రులు తెలియగోరుతాము.

**– సిద్దారెడ్డి వెంకట రాఘవరెడ్డి, సరోజనమ్మ**

నిర్మల - భార్య

చెన్నారెడ్డి నాగేశ్వరి - చెన్నారెడ్డి పెంచలురెడ్డి, Ex. MLA., :
సోదరి–బావ

నందు–నిత్య: కుమార్తెలు

సుధాకర్ రెడ్డి, రఘునాథరెడ్డి,
నాగరాజారెడ్డి: సోదరులు

కుటుంబసభ్యులు

# బాప్టిస్టు క్రిస్టియన్ హాస్పిటల్ — నెల్లూరు

ఫోన్: 27207

## శతవార్షికోత్సవములు



**24.3.93 నుండి 27.3.93 వరకు**

### కార్యక్రమము

**24.3.93** సాయంత్రం **5.00** గంటలకు –
కృతజ్ఞత ఆరాధన

**25.3.93** సాయంత్రం **5.00** గంటలకు –
సెంటినరి ఔట్ పేషెంట్ భవన
శంకుస్థాపకులు

## శ్రీ నేదురుమల్లి జనార్ధన రెడ్డి గారు

మాజీ ముఖ్యమంత్రి

### భవనదాతలు

శ్రీ మాగుంట సుబ్బరామరెడ్డి, ఎం.పి
శ్రీ మాగుంట సుధాకర్ రెడ్డి
శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి



7.12.92 నేత్ర విభాగాన్ని ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్ధన రెడ్డి

**26.3.93** శుక్రవారం

సా. 6.00 గంటలకు హాస్పిటల్ చరిత్ర – బుర్రకథ, ప్రసంగము
సా. 7.00 గంటలకు సాంస్కృతిక కార్యక్రమములు

**27.3.93** శనివారం

ఉ. 9.00 గంటలకు ఛాయా చిత్ర ప్రదర్శన
ఉ. 10.00 గంటలకు మెడికల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్
మ. 2.00 గంటలకు డాక్టర్ మేరియన్ ఓ బేర్‌గారిని గూర్చి
డా. బి. పులిమెండ్, డైరక్టరు — సి.ఎం.సి. వెల్లూరు ప్రసంగింతురు
సా. 7.00 గంటలకు డెడికేషన్, సమర్పణ – ఆరాధన

పై కార్యక్రమమును బి.సి. హాస్పిటల్ నెల్లూరు ఐ.ఎం.ఎ. నెల్లూరు, రాష్ట్ర విభాగం సహకారంతో

*అందరూ కార్యక్రమములకు విచ్చేసి జయప్రదం చేయ ప్రార్థన.*

ఎయిడ్స్ వ్యాధి పరీక్షల బ్లాకుకు

## మిస్ బిర్జెట్ ఫిల్‌గాడ్

శంకుస్థాపన గావింతురు

బాప్టిస్టు క్రిస్టియన్ యూనియన్ ఆఫ్ స్వీడన్ (BVS) స్వీడన్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ అథారిటీ (SIDA) విరాళములతో నిర్మింపబడుచున్నది.

సాయంత్రం 5.00 గంటలకు బహిరంగ సభ 7.00 గంటలకు సాంస్కృతిక కార్యక్రమములు



ఎండోస్కోప్‌తో రోగ నిర్ధారణ చేస్తున్న డాక్టర్ బేర్, ప్రక్కన డాక్టర్ దేవరాజ్ పూల

### శతవార్షికోత్సవ సంఘం

**శ్రీ మాగుంట సుబ్బరామరెడ్డి,** ఎం.పి
ఛైర్మన్
**కుమారి కె. పద్మశ్రీ,** ఎం.పి
వైస్‌ఛైర్మన్

**శ్రీ జె.కె. రెడ్డి,** ఎం.ఎల్.ఎ
వైస్ ఛైర్మన్ – కోశాధికారి
**శ్రీ నేదురుమల్లి పద్మనాభరెడ్డి**
కరెస్పాండెంట్
ఎస్.బి.కె.ఆర్. విద్యా సంస్థలు
**డాక్టర్ దేవదానం**
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ - ఎస్.టి.బి.సి.

**డాక్టర్ దేవరాజ్ పూల**
కన్వీనర్ – సెక్రటరి
**రెవ. టి. నథానియేల్**
జెనరల్ సెక్రెటరి–ఎస్.టి.బి.సి

